సాక్షి
అన్నమయ్య జిల్లా
శుక్రవారం । 15 । డిసెంబర్ । 2023



ఏసీబీ వలలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్

ఓ లబ్ధిదారుడి నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటూ గ్రామసచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. -10లో



కార్తీకం.. కాసుల వర్షం

కార్తీక మాసంలో శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోతాయి. అదే సమయంలో భక్తుల కానుకలతో శివాలయాల్లో హుండీలు నిండిపోయాయి. -10లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్ఠం	గరిష్ఠం
మొదటిరకం	రూ.150	రూ.200
రెండోరకం	రూ.90	రూ.148

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 341 మెట్రిక్ టన్నులు





పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్ఠం	గరిష్ఠం
బైవోల్టిన్	370	444
సీబీ	-	-

మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 188.630 కిలోలు

న్యూస్‌రీల్

'బయోమెట్రిక్' పూర్తి చేసుకోండి

రాయచోటి టౌన్: ఎన్‌ఎంఎంఎస్‌ఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్)కు సంబంధించి ఫ్రెష్, రెన్యువల్ అప్లికేషన్ల కోసం బయోమెట్రిక్ అథెంటికేషన్ ఈ నెల 16వ తేదీన పూర్తి చేసుకోవాలని డీఈవో శ్రీరాం పురుషోత్తం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, నోడల్ ఆఫీసర్లు వారి ఆధార్ కార్డు, ఇన్‌స్టిట్యూట్ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ తీసుకు రావాల్సి ఉంటుందన్నారు. 16న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వరకు మాత్రమే అవకాశముంటుందన్నారు.

17న సచివాలయం వద్ద నిత్యావసర సరుకుల పంపిణీ



రాయచోటి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం అందించే బియ్యం, కందిపప్పు, చక్కర, గోధుమ పిండి తదితరనిత్యావసర సరుకులు ప్రతి నెల 17వ తేదీన సంబంధిత గ్రామసచివాలయం వద్ద పంపిణీ చేయనున్నారు. ఈ విషయాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి నెల ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికి నిత్యావసర సరుకులు అందిస్తోందని తెలిపారు. అయితే అనివార్య కారణాల వల్ల నిత్యావసర సరుకులు తీసుకోని వారి సౌకర్యార్థం ప్రతి నెల 17వ తేదీ మధ్యాహ్నం నుంచి సచివాలయం వద్ద అందజేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేయాలని తెలిపారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షుడి ఎన్నిక



నవీన్‌కుమార్

రాజంపేట టౌన్: ఆర్యవైశ్య మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాజంపేట పట్టణానికి చెందిన సనిశెట్టి నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. స్థానిక అమ్మవారిశాలలో గురువారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గ్రంథే సత్యనారాయణగుప్త ఆధ్వర్యంలో మహాసభ సంఘం రాష్ట్ర ప్రతినిధులు ప్రకాష్‌రావు, వెంకటేష్, రమణలు సమావేశాన్ని నిర్వహించి నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఆర్యవైశ్య సంఘం నాయకులు నరసింహారావు, రమేష్, శరత్‌కుమార్, భవిరిశెట్టి సత్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిరి

ప్రభుత్వం ఎప్పటికప్పుడు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీని బలోపేతం చేస్తూ వస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకానికి మరింత ఊపిరి పోశారు. పెద్ద జబ్బులకు సైతం ఒక పైసా ఖర్చు లేకుండా నిశ్చింతగా ఉచిత వైద్య సేవలను పొందేలా చర్యలు చేపట్టారు. పేదలు ఆర్థికంగా చితికిపోకుండా ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తోంది.

- వైద్య వ్యయం రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీతో చికిత్స
- వ్యయపరిమితి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపు
- ఈనెల 18 నుంచి అమలుకు శ్రీకారం



ఆరోగ్యశ్రీ చికిత్స ద్వారా చికిత్స చేయించుకున్న మహిళను పలకరిస్తున్న ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్

మదనపల్లె సిటీ: జిల్లా వ్యాప్తంగా సుమారు 10 లక్షల కుటుంబాల వరకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీకార్డులున్నాయి. వీరికి 9 జిల్లా, ఏరియా, సీహెచ్‌సిలు, 18 ప్రైవేటు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల ద్వారా చికిత్సలు అందుతున్నాయి. ఈ ఆస్పత్రుల్లో ఏటా ఏటా 70 వేల నుంచి 80 వేల వరకు ఆరోగ్యశ్రీతో వైద్య సేవలు పొందుతున్నారు. ఇందుకుగాను ప్రభుత్వం నగదును బాధితులకు బ్యాంకు ఖాతాకు జమ చేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా ఆరోగ్య శ్రీ కింద వైద్యానికి అయ్యే వ్యయాన్ని ఏడాదికి ఒక కుటుంబానికి రూ 5 లక్షల నుంచి రూ 25 లక్షలకు పెంచడం విశేషం. అలాగే జబ్బుల సంఖ్యను ప్రభుత్వం పెంచుతూ ప్రస్తుతం 3,257 వ్యాధులకు చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టింది. పేదల ఆరోగ్యానికి అభయమిస్తోంది.

గత టీడీపీ పాలనలో....

గత టీడీపీ పాలనలో ప్రభుత్వం వైద్యం కంటే నాటు వైద్యమే నయం అనే పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రిలో సరిపడినంత సిబ్బంది ఉండరు. సమయపాలన, నిర్వహణ లోప సమస్యలతో ప్రభుత్వ వైద్యం పేదలకు ఆమడదూరంలో నిలబెట్టింది. ప్రాథమిక స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సేవలు అరకొరగా అందేవి. మందు బిళ్లలు మింగుడుపడేవి కావు. ఈ కారణంగా పేదలకు వైద్య కష్టాలు భారంగా మారాయి. ఆరోగ్యశ్రీ సేవలను అంతంత మాత్రంగానే అందించారు. కేవలం 950 అనారోగ్య సమస్యలకు మాత్రమే అరకొరగా సేవలు చేసి చేతులు దులుపుకున్నారు.

'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలులోకి వచ్చాక వైద్య సేవల్లో వేగం పెరిగింది. విలేజ్ క్లినిక్‌లు పురుడుపోసుకున్నాయి. ఫ్యామిలీ ఫిజీషియన్తో పల్లెలోనే సేవలు అందించేలా చర్యలు చేపట్టింది. తలుపుతట్టి గడపవద్దే వైద్య సేవలు అందిస్తోంది. నడవలేని స్థితిలో ఉంటే డాక్టర్ ఇంటి వద్దకు వెళ్లి బాగోగులు చూస్తున్నారు. ఆస్పత్రుల్లో పోస్టుల భర్తీ ప్రక్రియను వెంటనే పూర్తి చేస్తోంది. కావాల్సినన్ని మందులు, మాత్రలను అందుబాటులో ఉంచుతోంది. పీహెచ్‌సీలు కూడా 24 గంటలు పనిచేసేలా మార్గదర్శకాలు జారీ చేసింది. నాడు-నేడు అభివృద్ధితో పాటు అన్ని రకాల పరీక్షలు పీహెచ్‌సీలలో చేస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తోంది. క్యాంపుల ద్వారా మరికొందరికి ఆరోగ్యశ్రీ ద్వారా ఖరీదైన వైద్య చికిత్సలు అందేలా చూస్తోంది.

కొత్త కార్డులు

ఆరోగ్యశ్రీ సేవలను సులభంగా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్డులను అందిస్తుంది. నవంబర్ నెలలో 70,814 కార్డులు అందజేశారు. దీంతో పాటు ఆరోగ్యశ్రీ సేవలపై మరింత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగానికి మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

నెట్‌వర్క్‌లో ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు:	18
జిల్లా ఆస్పత్రి:	1
ఏరియా ఆస్పత్రులు :	4
సీహెచ్‌సీలు:	6
ఆరోగ్యశ్రీకార్డులు :	10 లక్షలు
ఈ ఏడాది ఆరోగ్యశ్రీ కేసులు:	20,320
ఖర్చు చేసిన వ్యయం:	38.88 కోట్లు
ఆసరా లబ్ధిదారులు:	78886
ఆసరా కోసం చేసిన వ్యయం:	4.20 కోట్లు

పెద్ద జబ్బులకూ ఉచిత చికిత్స



ఆరోగ్యశ్రీ పథకం పరిధిలో ఇప్పటికే అన్ని రకాల పెద్ద జబ్బులకు వైద్యం ఉచితంగా లభిస్తోంది. జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాల మేరకు ఆరోగ్యశ్రీ పథకం పని చేస్తోంది. సర్కారు తాజా నిర్ణయంతో ఎంత పెద్ద జబ్బుకైనా చికిత్స చేయించుకునేందుకు అర్హత లభిస్తుంది. దీంతో ప్రాణపాయ జబ్బులు వచ్చినా సామాన్యులు భయపడాల్సిన అవసరం లేదు.
–డాక్టర్ లోకవర్ధన్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

రాయచోటి: విద్యుత్ చాలా విలువైనదని, దానిని వృథా కానివ్వకుండా కాపాడుకుందామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వినియోగదారులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంధనశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం ఉదయం తన ఛాంబర్‌లో అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నేటి నుంచి ఈనెల 20వ తేదీ వరకు జరుపుతున్నట్లు తెలిపారు. ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలలో విద్యుత్ ఆదా యొక్క అవసరాన్ని, వనరుల పరిరక్షణ గురించి అవగాహన పెంపొందించేందుకు విద్యుత్ పరిరక్షణ వారోత్సవాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో లైట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రికల్ కుక్కర్, ఏసీ, ఫ్రిడ్జ్, గీజర్, వంటి విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించేటప్పుడు విద్యుత్ శాఖ వారు ఇచ్చిన చిట్కాలు పాటించి విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని తెలిపారు. అంతకుముందు స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం నుంచి బంగ్లా వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.

లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రభుత్వశాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాన్ని వందశాతం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సచివాలయం నుంచి రెవెన్యూ, రీసర్వే, ఎంపీపీఎస్ గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్‌ఓ సత్యనారాయణలు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో జేసీ మాట్లాడుతూ జిల్లాలో రెండు దశలలో చేపట్టిన రీసర్వేను పారదర్శకంగా పూర్తి చేయాల్నారు. జాతీయ రహదారుల అంశంలో భాగంగా సేకరించిన భూములకు అవార్డు పాస్ చేసిన వాటిని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు స్వాధీనం చేయాలన్నారు. ఇటీవల మిచాంగ్ తుపాను ధాటికి నష్టపోయిన వ్యవసాయ ఉద్యాన పంటల వివరాలను నమోదు చేయాలన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఈఈ చంద్రశేఖర్ రెడ్డి

రామయ్యను దర్శించుకున్న న్యాయమూర్తి

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలోని ఏకశిలపై వెలసిన సీతారామలక్ష్మణులను గురువారం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ(అమరావతి) మెంబర్ సెక్రటరీ(డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి) ఎం.బబిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు లాంఛనాలతో స్వాగతం పలికి, ఆలయ ప్రదక్షణ కావించి, గర్భాలయంలోని మూల విరాట్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడప డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ షేక్ బాబా ఫక్రుద్దీన్, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, ఎస్సై మధుసూదన్ రావు, సిద్దవటం కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



రామయ్య ప్రధాన గోపురం వద్ద జడ్జి బబిత

నూతన నియామకం

కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో జిల్లాకు చెందిన పలువురికి చోటు లభించింది. స్టేట్ బీసీ విభాగం కార్యదర్శిగా బోజనపల్లె భారతి, స్టేట్ మైనార్టీ విభాగం కార్యదర్శులుగా వేంపల్లి బాబు సాహెబ్, షేక్ ఇస్మాయిల్, స్టేట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా గంగల వీరాంజనేయులు, కార్యదర్శిగా కామిశెట్టి క్రిష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీలుగా చవ్వల వెంకటేశ్వర్లు, కొత్త రామక్రిష్ణ, స్టేట్ చేనేత విభాగం ఉపాధ్యక్షురాలిగా జింకా విజయలక్ష్మిలను నియమించారు.

నేటినుంచి ఆకేపాటి తిరుమల మహా పాదయాత్ర



రాజంపేట రూరల్: జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో 21వ తిరుమల మహా పాదయాత్ర శుక్రవారం ప్రారంభం కానుంది. మండల పరిధిలోని ఆకేపాడులో గల ఆలయాల సముదాయం వద్ద ఉదయం 10 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణం టీటీడీ వేద పండితులచే నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేస్తారు. తర్వాత మధ్యాహ్నం 2గంటల సమయంలో పాదయాత్ర ప్రారంభిస్తారు. రాత్రి 7 గంటలకు ఊటుకూరు సమీపంలోని అశోక్ గార్డెన్ వద్దకు చేరుకుంటుంది. అక్కడ భక్తులకు అల్పాహారం అందజేస్తారు. 16వ తేదీ ఉదయం 4.30 గంటలకు తిరిగి ప్రారంభమవుతుంది. పుల్లంపేట, ఓబులవారిపల్లి, రైల్వేకోడూరు మండలాల మీదుగా కొనసాగుతుంది. 18వ తేదీ ఉదయం 6గంటలకు పదకవితా పితామహుడు అన్నమయ్య నడయాడిన కాలిబాటలో అటవీ మార్గం గుండా పాదయాత్ర తిరుమలకు చేరుకుంటుంది. రాత్రి శ్రీవారిని దర్శించుకుంటారు.

నెట్టింట్లో మారీచులు

ఎక్కడ ఉంటారో..ఎలా ఉంటారో..ఎవరిని, ఎలా మోసం చేస్తారో కూడా తెలియదు. మోసం ఎలా జరుగుతుందో గుర్తించలేం. తెలిసే సరికి మోసపోతాం. ఒకసారి మోసపోయాక కోలుకోవడం కష్టం.ప్రస్తుతం మారుమూలలకు సైతం ఇంటర్నెట్ సౌకర్యం లభించడంతో సామాజిక మాధ్యమాల వినియోగం పెరిగింది. అదే సమయంలో సైబర్ నేరాల సంఖ్య కూడా పెరిగిపోతోంది. కొన్ని ఉదంతాలు గమనిస్తే రామాయణంలో సీతాపహరణ సందర్భంగా బంగారులేడి వేషంలో మారీచుడు చేసిన మోసం గుర్తుకురాక మానదు.

- మోసాలకు వేదికగా సోషల్ మీడియా
- కొత్త పంథాలో సైబర్ నేరాలు
- యాప్ 'డబుల్'తో మోసాలు
- వాట్సాప్ మెసెంజర్లతో గాలం
- వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించి బెదిరింపులు
- నకిలీ ఐడీలతో తప్పుదోవ



సాక్షి, కడప డెస్క్: సామాజిక మాధ్యమం.. ఇపుడు ప్రపంచాన్ని ఏకం చేస్తున్న ఏకైక మార్గం. అన్ని వర్గాలకు ఉపయోగపడే అంశాలను వ్యాప్తి చేస్తోంది. రోజురోజుకూ ఆధునికతను సంతరించుకుంటూ రెండు వైపులా పదునున్న కత్తిలా మారింది. ఇటీవలికాలంలో తరాల అంతరం లేకుండా సోషల్ మీడియాను అధికంగా వాడుతున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగామ్, టెలిగ్రామ్, ట్విట్టర్ తదితర మాధ్యమాలలో తమ భావాలను పంచుకునేవారి సంఖ్య పెరిగింది. ప్రతి ఒక్కరికీ కచ్చితంగా సోషల్ మీడియా ఖాతా ఉంటోంది. అయితే సోషల్ మీడియా మంచికి ఎంత ఉపయోగపడుతోందో.. మరోవైపు వేరొకరి పరువు తీసేందుకు, బెదిరించి లేదా మోసం చేసి డబ్బు దండుకోవడానికి కూడా వేదిక అవుతోంది. చాలామంది యూజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మోసగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. అడ్డదారిలో డబ్బు సంపాదించుకోవడానికి సోషల్ మీడియాను మార్గంగా ఎంచుకున్నవారు తమ ఉనికి బయట పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. ఎప్పటికప్పుడు రూపు, రూటు మార్చి మోసాలకు తెగబడుతున్నారు.

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటికి చెందిన ఎస్.జాబీర్(యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి) ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. సాంకేతిక కారణాల వల్ల గత ఆది, సోమవారాల్లో ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఇంతలో ఎస్‌బీఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ ఉపాధ్యాయుల వాట్సాప్ గ్రూపుల్లో నకిలీ ఎస్‌బీఐ లింక్ ప్రత్యక్షమైంది. ఇది నమ్మిన జాబీర్ అచ్చు ఎస్‌బీఐ యాప్‌ను తలపించిన ఆ నకిలీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. బ్యాంకు అకౌంట్‌కు సంబంధించిన వివరాలతో లాగిన్ అయ్యారు. వెంటనే ఆయన అకౌంట్‌లోని నగదు మాయమైంది. యాప్ డబుల్‌తో మోసం చేశారని గ్రహించిన ఆయన తనతో పాటు మరికొందరు ఉపాధ్యాయులు కూడా ఇలాగే మోసపోయారని గుర్తించారు. వారితో కలిసి వెళ్లి రాయచోటి స్పెషల్ బ్రాంచ్ సీఐ సత్యనారాయణకు తాము మోసపోయిన విధానాన్ని వివరిస్తూ ఫిర్యాదు చేశారు.

కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ డీపీ(డిస్ప్లే పిక్చర్)తో సైబర్ మోసగాళ్లు మోసగించే యత్నం చేశారు. వాట్సాప్ చాటింగ్ ద్వారా ఆయన పరిచయస్తులతో కాంటాక్ట్‌లోకి వెళ్లారు. క్షేమసమాచారాలు అడిగినట్లుగా మెసేజ్‌లు పంపసాగారు. దీంతో వీసీ అప్రమత్తమయ్యారు. మోసగాళ్ల మెసేజ్‌లకు ఎవరూ స్పందించవద్దని రెండు రోజుల క్రితం ఆయన వైవీయూ గ్రూపుల్లో, వ్యక్తిగతంగా అందరికీ మెసేజ్‌లు పంపారు.

నకిలీ ఐడీతో మోసానికి రెడీ

తాము ఎంచుకున్న వారి ఫొటోతో ఫేస్‌బుక్ తదితర యాప్‌లకు నకిలీ ఐడీ రూపొందిస్తారు. అది అచ్చం అసలు ఖాతాలా భ్రమించేలా చేస్తారు. దాని నుంచి సంబంధిత వ్యక్తి బంధువులు, స్నేహితులకు డబ్బు పంపించమంటూ మెసేజ్‌లు చేసి మోసగిస్తారు. మరికొందరైతే ఖాతాల పాస్‌వర్డ్‌లను సంపాదించి, ఆ వ్యక్తి వివరాలు, ఫొటోలను తస్కరిస్తారు. వాటి ఆధారంగా అసభ్యకర మెసేజ్‌లు, ఇమేజ్‌లు తయారుచేసి బ్లాక్‌మెయిల్ చేస్తూ వివిధ రకాలుగా బెదిరిస్తున్నారు.

మనీ రిక్వెస్ట్ ఫ్రాడ్

ఈ స్కామ్‌లో, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా మనీ సెండ్ చేసేలా హ్యాకర్లు ప్రజలను మోసం చేస్తారు. వారు ఫేక్ మనీ రిక్వెస్ట్‌లు పంపడం లేదా చట్టబద్ధమైన సంస్థల వలె నటించడం వంటి వ్యూహాలు పన్నుతారు. యూపీఐ మనీ రిక్వెస్ట్ ఫ్రాడ్‌కి గురైతే ఆర్థిక నష్టాలు, భద్రతా సమస్యలు తలెత్తుతాయి.

బ్యాంక్ అకౌంట్ డీయాక్టివేషన్ స్కామ్

స్కామర్లు అనుమానాస్పద యాక్టివిటీ వల్ల బ్యాంక్ అకౌంట్ డీయాక్టివేట్ అయిందని సంప్రదిస్తారు. సాధారణంగా ఆటోమేటిక్ కాల్స్ లేదా టెక్స్ట్ మెసేజ్‌లతో ప్రారంభిస్తారు. స్పెసిఫిక్ నంబర్‌కు కాల్ చేయమని లేదా ఐడెంటిటీ వెరిఫికేషన్‌కి లింక్‌పై క్లిక్ చేయమని కోరుతారు. పర్సనల్, ఫైనాన్షియల్ ఇన్ఫర్మేషన్ అందిస్తే బ్యాంకు అకౌంట్‌లో డబ్బు మాయమవుతుంది.

ఫ్రీ ఐఫోన్ పేరుతో..

ఇలాంటి మోసపూరిత మెసేజ్‌లలో ఐఫోన్‌ని గిఫ్ట్‌గా గెలుచుకున్నట్లు చెబుతారు. వాట్సాప్ గ్రూప్‌లు, ఫ్రెండ్స్‌కి షేర్ చేసి లింక్స్ ద్వారా గిఫ్ట్ క్లెయిమ్ చేసుకోమని మోసగిస్తారు. ఇటువంటి మెసేజ్‌లు దాదాపు స్కామ్‌కి సంబంధించే ఉంటాయి. నమ్మి మోసపోతే ఆర్థిక నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఓటీపీ స్కాం

ఓటీపీ స్కాంలో టూ-ఫ్యాక్టర్ అథెంటిఫికేషన్ కోసం ఉపయోగించే వన్-టైమ్ పాస్‌వర్డ్‌లను(ఓటీపీ) ప్రజల నుంచి తెలుసుకునేందుకు వివిధ పద్ధతులను ఉపయోగిస్తారు. మోసగాళ్లు ఆథరైజ్డ్ ఎంటిటీస్‌గా నటించడం, హానికరమైన లింక్‌లను పంపడం లేదా బ్యాంకుల వద్ద బాధితులుగా నటించడం వంటి వ్యూహాలను ఉపయోగిస్తారు. స్పందించినవారి ఖాతాల నుంచి డబ్బు లాగేస్తారు.

లైక్, సబ్‌స్క్రైబ్ అంటూ ..



కరోనా ఉధృతి వేళ ఇంటి నుంచి పనిచేసే విధానానికి బాగా ఆదరణ పెరిగింది. దీనికి తోడు కరోనా తర్వాత ఉద్యోగాలు కోల్పోయిన చాలామందితో పాటు ఇంటిపట్టున ఉంటూ ఉద్యోగం చేయాలనుకునేవారి సంఖ్య పెరిగింది. వీరిలో చాలామంది గృహిణులు, ఉద్యోగ విరమణ చేసిన వారు కూడా ఉన్నారు. దీంతో వర్క్ ఫ్రం హోం కొలువుల కోసం అంతర్జాలంలో అన్వేషించడం ఎక్కువైంది. ఇలాంటి వారిని లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసగాళ్లు 'తక్కువ పని గంటలు... ఎక్కువ సంపాదన'అంటూ డిజిటల్ ప్రకటనలు గుప్పిస్తున్నారు. వీరిని ఎవరైనా సంప్రదిస్తే డేటా ఎంట్రీ, ప్రముఖుల సామాజిక మాధ్యమ ఖాతాల్లో వచ్చే పోస్టులను లైక్, షేర్ చేయడం, యూట్యూబ్ వీడియోలకు లైకులు కొట్టడం, ఆయా చానళ్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవడం, మ్యాపులకు రేటింగు ఇవ్వడం, ఈ-కామర్స్‌లో ఉత్పత్తుల కొనుగోలు, సినిమాలు, రెస్టారెంట్లకు సంబంధించి సమీక్షలు రాయడం వంటి పనులు ఉంటాయని చెబుతున్నారు. పనిసులభమని, వేలల్లో సంపాదించుకోవచ్చని చెబుతూ నకిలీ వెబ్‌సైట్లతో ముగ్గులోకి దించుతున్నారు. మీకు అధిక ఆదాయం కావాలంటే కొంత పెట్టుబడి పెట్టాలంటూ వల విసురుతున్నారు. వారి నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వచ్చిన తరువాత వెబ్‌సైట్లను మూసేస్తున్నారు. ఖాతాలను క్లోజ్ చేస్తున్నారు. సిమ్‌లు మార్చేస్తున్నారు. ఆన్‌లైన్ ఆఫర్లతో జనాన్ని ముంచేస్తున్న 36 లక్షలకు పైగా వాట్సాప్ ఖాతాలను నిషేధించామని కేంద్ర ఐటీ మంత్రి ఆ మధ్య ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

కేవైసీ డీటైల్స్ స్కామ్: ఈ స్కామ్‌లో, స్కామర్‌లు బ్యాంక్ అధికారులాగా నటించి, అకౌంట్ డీయాక్టివేషన్‌కు సంబంధించిన బెదిరింపులతో పాటు, నో యువర్ కస్టమర్(కేవైసీ) అప్‌డేట్‌ల కోసం వ్యక్తిగత వివరాలను తెలియజేయమని కోరుతారు. అవి అందిన వెంటనే మోసగిస్తారు.

ఎలక్ట్రిసిటీ పేమెంట్ డిఫాల్టర్ స్కామ్

కరెంటు బిల్లు చెల్లించలేదని, తక్షణమే చెల్లించకుంటే విద్యుత్‌ను నిలిపివేస్తామని స్కామర్లు నకిలీ మెసేజ్‌లు పంపుతున్నారు. వారు విద్యుత్ బోర్డు అధికారుల్లాగా నటించి, భయపెట్టి, డబ్బులు కాజేసే ప్రయత్నం చేస్తారు.

సురక్షితం ఎలా?

- వ్యక్తిగత సమాచారం, ఆర్థిక వివరాలను కోరుతూ, వెంటనే స్పందించాలని చెబుతూ సెండ్ చేసిన ఈ మెయిల్స్‌ను నమ్మకూడదు. తెలియని సోర్సెస్ నుంచి వచ్చిన లింక్‌లపై క్లిక్ చేయకూడదు, అందులో ఉన్న ఎలాంటి ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయకూడదు.
- సోషల్ సెక్యూరిటీ నంబర్‌లు లేదా బ్యాంక్ ఖాతా, పాన్‌కార్డు, ఆధార్ వంటి వివరాలను మోసగాళ్ల చేతిలో పడకుండా జాగ్రత్త వహించాలి. సున్నితమైన పర్సనల్ డేటాని అవసరమైతే తప్ప, ఎవ్వరికీ షేర్ చేయకూడదు.
- సెండర్ లేదా వెబ్‌సైట్ అథెంటిసిటీని ఎల్లప్పుడూ చెక్ చేయండి. ఫోన్ నంబర్‌లు, ఇమెయిల్ అడ్రస్‌లు, డొమైన్ నేమ్స్, సెండర్ ఐడెంటిటీ తెలుసుకోవాలి.
- తాజా ఆన్‌లైన్ స్కామ్‌లు, మోసాల గురించి మీడియా ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లు, లాటరీ లేదా ప్రైజ్ స్కామ్‌లు, రొమాన్స్ స్కామ్‌లు, టెక్ సపోర్ట్ స్కామ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. వార్నింగ్ సైన్స్, రెడ్ ఫ్లాగ్స్‌పై అవగాహన పెంచుకోవాలి.
- ఫిషింగ్ ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇందులో స్కామర్‌లు పర్సనల్ ఇన్‌ఫర్మేషన్‌ని పొందేందుకు ప్రసిద్ధ కంపెనీలు, బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నట్లు నమ్మిస్తారు. ఎల్లప్పుడూ ఈ మెయిల్ పంపేవారి అడ్రెస్‌లను చెక్ చేయాలి. లాగిన్ డీటైల్స్ లేదా ఆర్థిక వివరాలు కోరిన వారికి ఎలాంటి వివరాలు షేర్ చేయకూడదు.
- కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్, ఇతర డివైజ్‌లు లేటెస్ట్ సెక్యూరిటీ ప్యాచ్‌లు, యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌తో అప్‌డేటెడ్‌గా ఉంచుకోవాలి.
- సామాజిక మాధ్యమాలను వినియోగించేవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. పబ్లిక్ వైఫైను ఉపయోగించకూడదు. దీని వల్ల వ్యక్తిగత సమాచారానికి భద్రత ఉండదు. మన మొబైల్ నుంచి వెళ్లే వాటిని హ్యాక్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఖాతాల్లోని ఫొటోలు, పాస్వర్డ్, తదితర వివరాలు, ఇతరులకు చేరే ప్రమాదం ఉంది.



- కంప్యూటర్లలో, మొబైళ్లు, ట్యాబ్లలో సోషల్ మీడియా యాప్స్, సైట్లను తెరిచినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తిరిగి సరైన రీతిలో లాగ్అవుట్ చేయాలి. లేనిపక్షంలో సంబంధిత ఖాతా తెరిచే అవకాశం ఉంటుంది. ఇది కొందరు మోసగాళ్లకు తాళం చెవిని ఇచ్చినట్లే.
- ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్, టెలిగ్రామ్ తదితర వాటిని వినియోగించే సందర్భంలో రక్షణ కోసం ఆయా కంపెనీలు పలు చర్యలు చేపట్టాయి. రెండు దశల ధ్రువీకరణను ఆన్ చేసుకోవాలి. దీని వల్ల ఇతరులు మన ఖాతాల్లోకి చొరబడేందుకు వీలుండదు. బోగస్ ప్రొఫైల్స్, ఐడీలు తారసపడిన వెంటనే ఆ సంస్థకు పిర్యాదు చేయాలి. వారు అటువంటి ఖాతాలను స్తంభింపజేస్తారు.
- ముఖ్యంగా తాము మోసపోతున్నామని గ్రహించే క్రమంలోనే పోలీసుల ఆశ్రయిస్తే ఫలితముంటుంది.

ధనుర్మాసంలో వైష్ణవాలయాల దర్శిని

మైదుకూరు : ధనుర్మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని పలు వైష్ణవాలయాలను దర్శించుకునేందుకు మైదుకూరు డిపో నుంచి ప్రత్యేక ప్యాకేజీ టూర్ బస్సులను నడుపుతున్నట్లు మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి శుక్రవారం రాత్రి 7 గంటలకు మైదుకూరు నుంచి బస్సులు బయల్దేరుతాయని ఆయన పేర్కొన్నారు. శనివారం ఉదయం 7 గంటలకు మంగళగిరి క్షేత్రంలో లక్ష్మీనర సింహాస్వామి దర్శనం, 9 గంటలకు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం, మధ్యాహ్నం 12.30 గంటలకు ద్వారకాతిరుమలలో స్వామివారి దర్శనం, సాయంత్రం 7 గంటలకు అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనం ఉంటాయని, రాత్రికి అక్కడే బస ఉంటుందని వివరించారు. ఆదివారం ఉదయం బస్సులు బయల్దేరి సింహాచల క్షేత్రాన్ని చేరుకుంటాయని, 9 గంటలకు స్వామివారి దర్శనం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి అక్కడి నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 7 గంటలకు మైదుకూరు చేరుకుంటాయని తెలిపారు. ఈ క్షేత్రాలకు లగ్జరీ 2 ప్లస్ 2 బస్సుల్లో రానుపోను చార్జీ రూ.3వేలు అని డీఎం పేర్కొన్నారు.

భార్యను హత్య చేసిన కానిస్టేబుల్

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలోని జెండామాను వీధి సమీపంలో నివాసముంటున్న బైరి వసుంధర అలియాస్ జానకి (30) అనే వివాహితను ఆమె భర్త, కానిస్టేబుల్ బైరి బాలవాసు హత్య చేశాడు. గురువారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి మృతురాలి తండ్రి ఈశ్వరయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. 13 ఏళ్ల క్రితం ప్రొద్దుటూరులోని డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న కానిస్టేబుల్ బాలవాసుతో జానకికి వివాహమైంది. వీరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. మద్యానికి బానిసైన బాలవాసు జానకితో నిత్యం గొడవ పడుతుండేవాడు. ఈ నేపథ్యంలో నెలక్రితం పులివెందులలోని జెండామాను వీధిలో చేరారు. అక్కడ కూడా మద్యం తాగి.. అప్పులు ఎక్కువై తరచూ గొడవ పడుతుండేవాడు. గతంలో బాలవాసు కడపలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఉండటం వల్ల పెద్ద మనుషులతో మాట్లాడి పంచాయితీ చేశారు. ఆ తర్వాత పులివెందులలో సంసారం పెట్టినా అతని వైఖరిలో మార్పు రాలేదు. జానకిని చిత్ర హింసలకు గురి చేసేవాడు. ఈ క్రమంలో బాలవాసు మృతురాలి బంధువులకు ఫోన్ చేసి తాను తన భార్యను గొంతు నులిమి చంపానని చెప్పాడు. దీంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా జానకి బాత్రూంలో పడిపోయి ఉంది. తమ బిడ్డ హత్యకు అల్లుడు బాలవాసు కారణమని మృతురాలి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సంఘటనా స్థలాన్ని అర్బన్ సీఐ రాజు, ఎస్ఐ అరుణ్‌రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

यूनियन बैंक Union Bank of India

కోళ్లబైలు శాఖ(20991), 2వ వార్డు, నెం.2 /250-12-3, రామిరెడ్డి లేఔట్, కొత్త మార్కెట్ యార్డు, మదనపల్లె, అన్నమయ్య జిల్లా- 517325, ఫోన్: 9321707991

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ కోసం చట్టం 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

1)ఋణగ్రహీతలు: తేది: 06.11.2023

1)(ఎ) శ్రీమతి ఇ.శోభారాణి, భర్త ఇ.మధుసూదన,

1)(బి)శ్రీ ఇ.మధుసూదన, తండ్రి ఇ.పెద్దన్న, ఋణగ్రహీతలు ఇరువురి నివాసం: డి.నెం.14-45-ఎ, భవానీనగర్, ఎన్.ఓ.ఆర్.లేఔట్ -16, మదనపల్లె, అన్నమయ్య జిల్లా

2. గ్యారంటారు : శ్రీ టి.దేవిప్రసాద్, తండ్రి టి.జనార్థన, డి.నెం.7-328-1, [illegible] కాలనీ, మదనపల్లె టౌన్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా- 517325

సర్/ మేడమ్,

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది: 06.11.2023 న అధీకృత అధికారి, కోళ్లబైలు శాఖ (20991), వారి నుండి మీరు చివరగా తెలిపిన చిరునామాలో మీ ఋణఖాతాలోని బకాయిలను తిరిగి చెల్లించమని పిలుపునిచ్చే డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. అవి బట్వాడా చేయబడకుండా తిరిగి మాకు చేరింది. అందువల్ల ఈ డిమాండ్ నోటీసులోని విషయాలు ఈ వార్తాపత్రికలో ప్రచురించబడుతున్నాయి.

తేది: 17.10.2023న మీరు పొందిన ఋణసౌకర్యాలు / అప్పులను మొండి బకాయిలు గా (ఎన్‌పిఏ) గా వర్గీకరించడమైనది. [illegible] బ్యాంకునకు మీరు భద్రతా ప్రమాణంగా ఋణపత్రాలను ఒప్పందిత చేశారు. ఇందులోని ఋణసౌకర్యాల నిమిత్తం సురక్షిత ఆస్తుల వివరాలు క్రింది విధంగా వున్నాయి. తేది: 06.11.2023 నాటికి బకాయి మొత్తం **రూ.9,16,757.77(తొమ్మిది లక్షల పదహారు వేల ఏడు వందల యాభై ఏడు రూపాయలు డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** తో క్రెడిట్ సౌకర్యాలు పొందియున్నారు.

సెక్యూర్డ్ ఆస్తి వివరములు: అన్నమయ్య జిల్లా, మదనపల్లె సబ్ జిల్లా, [illegible] దగ్గర, మదనపల్లె రెవిన్యూ గ్రామం మరియు మండలం, కొత్తపల్లె గ్రామ పంచాయతీ, ఎన్ ఓ ఆర్ లేఔట్ 16, సర్వేనెం.302 పైన, ప్లాటు నెం.14 లోని డి.నెం.14-45-ఎ గల నివాసయోగ్యమైన భూమి మరియు బిల్డింగ్ యొక్క విస్తీర్ణం 1320 చ.అ. లేదా 146.66 చ.గ.ఆస్తి ఇ.శోభారాణికి చెందినది. హద్దులు:తూర్పు: ప్లాటు నెం.14లోని [illegible], పడమర: ప్లాటు నెం.13 లోని ఖాళీ స్థలం, ఉత్తరం: 20అ. వెడల్పు గల [illegible], దక్షిణం: ప్లాటు నెం.16 లోని [illegible].

కావున నెం.1 అయిన ఋణగ్రహీతలు పైన పేర్కొన్న **రూ.9,16,757.77(తొమ్మిది లక్షల పదహారు వేల ఏడు వందల యాభై ఏడు రూపాయలు డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసిందిగా నోటీసు ద్వారా పిలుపునిస్తాము. చెల్లింపులో మీరు విఫలమైతే సురక్షితమైన [illegible] సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 సెక్షన్ 13(13) ప్రకారం [illegible] సెక్షన్ 13(4) లోని [illegible] ఈ చట్టం ప్రకారం మీరు బ్యాంకు యొక్క ముందస్తు అనుమతి లేకుండా నోటీసు అందిన తేది నుండి పైన పేర్కొన్న ఈ [illegible] ఆస్తులను ఎవ్వరికి బదిలీ చేయరాదు. సురక్షితమైన ఆస్తులను [illegible] అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్(8) లోని నిబంధనలను దయచేసి చదువుకోగలరు.

ప్రదేశం:కోళ్లబైలు సం॥ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
తేది: 06.11.2023 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్తీకం.. కాసుల వర్షం

ఏడాదిలో ఆధ్యాత్మికమాసం కార్తీకం. ఈ మాసంలో శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోతాయి. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా భక్తిపారవశ్యం ఉప్పొంగుతుంది. అదే సమయంలో భక్తుల కానుకలతో శివాలయాల్లో హుండీలు నిండిపోయాయి.

- కలిసొచ్చిన ఆధ్యాత్మిక మాసం
- ఆలయాలకు క్యూకట్టిన భక్తులు
- కానుకలతో నిండిన హుండీలు
- ముగిసిన కార్తీక మాసోత్సవం



కర్ణాటక భక్తులతో కిక్కిరిసిపోయిన రాయచోటిలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం



వీరభద్రస్వామి

జిల్లాలో వివరాలు ఇలా..

ప్రాంతం	ఆలయం	రూ.ఆదాయం	దర్శించుకున్న భక్తులు
రాయచోటి	శ్రీ వీరభద్రేశ్వరస్వామి	35,18,147	1,00,000
మదనపల్లె	శ్రీయోగభోగేశ్వరస్వామి	2.29,83.00	10,000
అత్తిరాల	త్రేతేశ్వరస్వామి	12,000	4000
రైల్వేకోడూరు	భుజంగేశ్వరస్వామి	10,000	4000
తంబళ్లపల్లె	మల్లికార్జునస్వామి	87,000	8000

ఉచితదర్శనాలు..

ప్రాంతం	ఆలయం	దర్శించుకున్న భక్తులు
గుండ్లూరు	అగస్త్యేశ్వరస్వామి	2000
మదనపల్లె	సోమేశ్వరస్వామి	5000
రామసముద్రం	లోకానాథేశ్వరస్వామి	1000
మదనపల్లె	సోమేశ్వరస్వామి	5000
రామసముద్రం	వాలేశ్వరస్వామి	1000

రాజంపేట : ఆధ్యాత్మికతకు పెట్టింది పేరు అన్నమయ్య జిల్లా. కార్తీక మాసమంతా భక్తజనం దైవచింతనలో మునిగితేలారు. సమీపాన ప్రసిద్ధి చెందిన ఆలయాలను దర్శించుకుని తరించారు. జిల్లాలో శ్రీ వీరభద్రస్వామి ఆలయం, మదనపల్లెలో యోగభోగేశ్వరస్వామి, రైల్వేకోడూరులోని భుజంగేశ్వరస్వామి ఆలయం, రాజంపేటలోని అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయం, తంబళ్లపల్లెలోని మల్లికార్జునస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు..

హరిహరులకు ప్రీతిపాత్రమైన మాసంగా పరిగణించే కార్తీకం అనే సరికి భక్తుల తాకిడి మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ నెలంతా అన్ని వయస్సులు దాటిన వారు లక్షలాదిగా పరమశివుని ఆశీస్సుల కోసం బారులు తీరారు. మహిళలు ఉపవాసాలు పాటించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు, దీపారాధనలు నిర్వహించారు. గత నెల 12న శుద్ధపాడ్యమితో ప్రారంభమైన కార్తీకమాసం మంగళవారం అమావాస్యతో ముగిసింది. రాజంపేట మండలంలోని గుండ్లూరు(చెయ్యేటిఒడ్డున) వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయంలోని స్వామివారిని దర్శించుకునేందుకు ముందుగా భక్తులు చెయ్యేరులో నదీస్నానాలు చేశారు.

భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలివే..

జిల్లాలో ఉమామహేశ్వరస్వామి(గండిమడుగు), విరూపాక్షేశ్వరస్వామి (సుండుపల్లె), శ్రీకామాక్షి త్రేతేశ్వరస్వామి (అత్తిరాల), భుజంగేశ్వరస్వామి (రైల్వేకోడూరు), అగస్త్యేశ్వరస్వామి (గుండ్లూరు), మల్లికార్జున(రాఘవరాజుపురం) రైల్వేకోడూరు, సోమేశ్వరస్వామి (చిట్వేలి), శ్రీ గుండాలేశ్వరస్వామి(వై.కోట, ఓబులవారిపల్లె) , యోగభోగేశ్వరస్వామి(చిప్పపల్లె, మదనపల్లె), సోమేశ్వరస్వామి గుడి(మదనపల్లె), లోకేనాథేశ్వరస్వామి (చీంబకూరు, రామసముద్రం), వేలేశ్వరస్వామి ఆలయం(ఆర్.నడింపల్లె, రామసముద్రం), పుండేశ్వరస్వామి (ఆలయం (రామసముద్రం), చంద్రశేఖరస్వామి ఆలయం(రామసముద్రం), మల్లికార్జునస్వామి (తంబళ్లపల్లె), మల్లికార్జునస్వామి (వేంపల్లె, మదనపల్లె). శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయం (కలకడ), సోమేశ్వరస్వామి ఆలయం (కలికిరి), చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం (కలికిరి), చంద్రమౌళీశ్వరస్వామి(ములకలచెరువు), మంజునాథస్వామి ఆలయం (సీటీఎంరోడ్ మదనపల్లె(టౌన్), కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం (సీటీఎం విలేజీ, మదనపల్లె), వీరభద్రస్వామి ఆలయం (రాయచోటి), కాశీవిశ్వనాథస్వామి (పీలేరు), శివరాంపురం శివాలయం(పీలేరు), భ్రమరాంబమల్లికార్జునస్వామి (కేవీపల్లె) ఉన్నాయి.

వీరభద్రుడిన్ని దర్శించుకున్న లక్షమంది భక్తులు..

జిల్లాలో కార్తీకమాసంలో రాయచోటిలో వెలసిన శ్రీ వీరభద్రస్వామిని లక్ష మంది భక్తులు దర్శించుకున్నారు. విరాళాలు రూ.4,56,199 వచ్చాయి. ప్రసాదాలు రూ.7,54,80లకు భక్తులు కొనుగోలు చేశారు. కళ్యాణకట్ట ద్వారా రూ.12, 920 ఆదాయం లభించింది. వసతి ద్వారా రూ.1,19,199, స్వామివారికి వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.28,54,349 ఆదాయం వచ్చింది.

సమన్వయంతో పనిచేశాము



కార్తీకమాసం నెలరోజులు కూడా భక్తులు శైవక్షేత్రాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుజాగ్రత్తలు తీసుకున్నాము. ఎక్కడా కూడా ఏ సమస్య ఉత్పన్నం కాలేదు. దేవదాయశాఖ పరిధిలోని శివాలయాలన్నింటిని పరిశీలించాము. కార్తీక మాసంలో శైవక్షేత్రాలకు భక్తులు ప్రాధాన్యత ఇస్తారు. ఫలితంగా శివాలయాలకు కానుకల రూపంలో ఆదాయం కలిగింది.

– చాట్ల విశ్వనాథ్, జిల్లా దేవదాయశాఖ అధికారి

కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు



శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి కర్ణాటక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా, రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్తీకమాసంలో స్వామివారిని దర్శించుకోవడం వల్ల స్వామివారి ఆశీస్సులు మెండుగా కలుగుతాయి. కార్తీక మాసంలో శ్రీ వీరభద్రస్వామి ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంటుంది. దేవదాయశాఖ ముందస్తు ఏర్పాట్లు చేసింది. అధికారుల కృషి అభినందనీయం.

– శ్రీమఠం శంకరయ్య, ఉప ప్రధానఅర్చకులు, శ్రీ వీరభద్రస్వామి ఆలయం, రాయచోటి

నవశకం

సొంతిల్లు రావడం సంతోషంగా ఉంది



వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మాకు సొంతిల్లు రావడం ఎంతో సంతోషంగా ఉంది. టీడీపీ ప్రభుత్వంలో ఇంటి కోసం కాళ్లు అరిగేలా తిరిగినా అధికారులు స్పందించలేదు. జగనన్న ప్రభుత్వం రాగానే ఇంటికోసం దరఖాస్తు చేసుకున్నాం. ఇంటిస్థలంతోపాటు పక్కా గృహం మంజూరైంది. మాకు గూడు కల్పించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాము.

– అమ్మవరపు గంగమ్మ, గొల్లపల్లి దళితవాడ, పుల్లంపేట మండలం

ఉచితంగా అడంగల్ వన్‌బీ పత్రాలు



మారుమూల అటవీ శివారు గ్రామమైన గాదెల అరుంధతివాడ మాది. గతంలో భూములకు సంబంధించి వన్‌బీ అడంగల్ కోసం మీసేవ కేంద్రాల్లో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. అక్కడ డబ్బులు చెల్లించనిదే పని జరిగేది కాదు. ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మా గ్రామంలోనే నా భూమికి సంబంధించి వన్‌బీ అడంగల్ పత్రాలను ఉచితంగా అందజేశారు. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.

– కర్రతోటి జనార్దన్, గాదెల అరుంధతివాడ, ఓబులవారిపల్లె మండలం.

పేదల చెంతకు కార్పొరేట్ చదువు



రాష్ట్ర ప్రభుత్వం పేదల చెంతకు కార్పొరేట్ స్థాయి చదువును తీసుకొచ్చింది. మా గ్రామానికి నూతన ఉన్నత పాఠశాలను ప్రభుత్వం మంజురు చేసింది. దాదాపు నాలుగు కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం జరుగుతోంది. దీంతో చుట్టు పక్కల గ్రామాల పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగింది. వైఎస్ జగన్ అధికారం చేపట్టాక ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

– నరసింహారెడ్డి, ఉపాధ్యాయుడు, జెడ్పీహెచ్ఎస్, తల్లెంవారిపల్లె, ఓబులవారిపల్లె మండలం

ఏసీబీ వలలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్

నేతన్ననేస్తం, చేదోడు పథకాలకు లంచం తీసుకుంటుండగా పట్టివేత

మదనపల్లె : చేనేతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేతన్ననేస్తం, చేదోడు పథకాలకు అర్హత కల్పిస్తానని, ఓ లబ్ధిదారుడి నుంచి రూ.5వేలు లంచం తీసుకుంటూ అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం కోళ్లబైలు-2 గ్రామసచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. కడప ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కోళ్లబైలు వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ కోళ్లబైలు-1 గ్రామసచివాలయానికి ఇన్‌చార్జ్‌గా, 2 సచివాలయానికి రెగ్యులర్ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను విధులు నిర్వహిస్తున్న రెండు సచివాయాల పరిధిలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పథకాల మంజూరుకు సంబంధించి పథకం మొత్తంలో సగం డబ్బులు తనకు ఇవ్వాల్సిందేనని వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ డిమాండ్ చేసేవాడు. ఇవ్వకపోతే పథకాలకు అనర్హులను చేయడం, హోల్డ్‌లో పెట్టడం, ఇచ్చిన తర్వాత తిరిగి మంజూరయ్యేలా చేయడం చేసేవాడు. ఈ విషయమై స్థానికులు పలుమార్లు సర్పంచ్ బండి చంద్రకళ, నాయకులు మనోహర్‌కు ఫిర్యాదు చేశారు. వారు హెచ్చరించినా అతడిలో ఏ మాత్రం మార్పు కనిపించలేదు. దీంతో పలువురు బాధితులు జగనన్నకు చెబుదాం(స్పందన) కాల్‌సెంటర్‌కు ఈనెల 13న ఫిర్యాదు చేశారు. దీంతో అతడిపై నిఘా పెట్టిన ఏసీబీ అధికారులు ఒకరి సహాయంతో వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్‌కు డబ్బులు ఇస్తామని ఆశచూపి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి రావాల్సిందిగా కోరారు. అక్కడ ఫిర్యాదుదారుడు రూ.5వేలు లంచం వెల్ఫేర్ అసిస్టెంట్ కుమార్‌కు ఇస్తుండగా, ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అక్కడి నుంచి కోళ్లబైలు-2 సచివాలయానికి తీసుకెళ్లి విచారించారు. నిందితుడు నేరం అంగీకరించడంతో కేసు నమోదు చేసి, నెల్లూరు ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం డిమాండ్ చేస్తే 1902, 14400కు ఫిర్యాదు చేయాలన్నారు.



యువకుడి ఆత్మహత్య

మదనపల్లె సిటీ : మదనపల్లె మండలం కోళ్లబైలుకు చెందిన ఓంప్రకాష్‌రెడ్డి(23) అనే యువకుడు బుధవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

ఒకరి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె సిటీ: కుటుంబ సమస్యల కారణంగా ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించిన సంఘటన తంబళ్లపల్లె మండలం బలకవారిపల్లెలో గురువారం జరిగింది. బలకవారిపల్లెకు చెందిన మహమ్మద్‌ఖా (23) ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు తొలుత మదనపల్లెకు, తర్వాత మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

TO LET

■ ప్రొద్దుటూరు పట్టణం వెదుర్ల బజార్ సుభాష్ హైస్కూల్‌లో ఉండే రూములు బాడుగకు లేదా అమ్మబడును. సంప్రదించండి సెల్: 9247736855.

SERVICE

■ వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో ఋణాలు, సిబిల్ అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు. డాల్ఫిన్ ఫైనాన్స్, రాజన్, సెల్: 8437924006.

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 78821 14647

CHANGE OF NAME

■ I, MALAYATI BHARATHI Alias MALAYATI LALITHA W/O. MALAYATI KAMALAKAR, R/of D.No 24/557-A, Vasanthapeta, Proddatur T&M, YSR Kadapa Dist-516360, AP do hereby declare that I am originally called as MALAYATI BHARATHI as per PASSPORT. I submit that I also called as MALAYATHI LALITHA as per Aadhar No. 9574 4390 6665. I submit that both the names i.e. MALAYATI BHARATHI Alias MALAYATI LALITHA are one and the same person belongs to me only.

LOST OF PASSPORT

■ I Shaik Afrin D/o Shaik Basheer Saheb D.No.7/16, Kareemun Complex, Flat No. G1, Chilakalabavi Street,Kadapa,A.P.My Original Passport No.M6543549 Issued at Hyderabad was Lost by me while Shifting House from KMH Street to Chilakalabavi Street.

■ I Shaik Habeebunissa D/o Shaik Ismail, D.No.52/13-1, Nabikot, Chemmumiahpet, Kadapa, A.P. My Original Passport No. L4722332, Issued at Hyderabad was lost by me at Home While doing white wash.

MARRIAGE SERVICES

MARRIAGE BUREAU

■ శ్రీ మహాలక్ష్మి మ్యారేజ్ బ్యూరో, బలిజ, రెడ్డి, రాజులు, కమ్మ, ముస్లిమ్(దూదేకుల), క్రిస్టియన్స్, విశ్వకర్మ, దేవాంగ, ఆర్య వైశ్య, బ్రాహ్మణులు, విశ్వబ్రాహ్మణులు, మొ.అన్నికులాల వారికి / మతాల వారికి వివాహ సంబంధాలకు సంప్ర: 7899499023

WANTED

■ స్పౌట్‌జాయినింగ్,తిరుపతి నందు కేంద్ర ప్రభుత్వ సంస్థలలో కాంట్రాక్ట్/అవుట్ సోర్సింగ్ ద్వారా అటెండర్స్ / టెక్నీషియన్స్ (ITI Ele)జాబ్స్ కలవు. జీ:21K,రూం,భోజన సౌకర్యం. 9603255559.

■ C.B.S.E స్కూలు/, రాజంపేట. సర్వర్, Maths, PET టీచర్స్, వార్డెన్స్ కావలెను. ఫ్రీ హాస్టల్, భోజన వసతి, జీతం:10K to 15K అసక్తిగలవారు Contact: 6300513849

■ పల్లా హాస్పిటల్, 7 రోడ్ సర్కిల్‌నందు పనిచేయుటకు, Receptionist (కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి), ఫార్మసిస్ట్ మరియు వార్డ్ బాయ్ కావలెను. సంప్ర:98490 40153.

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177738826

■ కోడూరులో పనిచేయుటకు Ex-Army సివిల్స్ సెక్యూరిటీ ఏజెన్సీల్లో SO&ASO& సూపర్వైజర్స్ జీ.15,000,సెక్యూరిటీ గార్డ్ జీ.12,000 రూం,భోజనం, 9989139239, 7780476691.

■ నెల్లూరు జిల్లాలోని ప్రముఖ ఆయిల్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ. జీతం: 15,500/-. Q: 10th పాస్/ఫెయిల్. ఫ్రీ రూం + మెస్ సౌకర్యం కలదు. 99594 44088.

■ కన్సల్టెన్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పు. ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ : 15000 - 40000,ఫ్రీరూమ్+భోజనం.Hyd.Ph: 7995365999

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించి పరిశీలించాక పెదవి ప్రతిస్పందించవలెను. మా పాఠకులకు కోరిక ఏమనగా, ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైలు నుంచి జారిపడి మహిళకు తీవ్ర గాయాలు

పీలేరురూరల్ : రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని పింఛా నది బ్రిడ్జికి అవతల రైల్వే ట్రాక్ పక్కన మహిళ పడి ఉండగా గమనించిన రైల్వే క్యామెన్ సుబ్రమణ్యం హుటాహుటిన ఆమెను 108లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె ఎవరైంది ఎలాంటి ఆధారాలు లేవు.



గాయపడిన మహిళ

కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

– పెద్దతిప్పసముద్రం యువకుడి మృతి

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కందుకూరు పంచాయతీ నిలువురాతిపల్లికి చెందిన రమేష్ కుమారుడు హరీష్ (23) కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. హరీష్ దినసరి కూలీగా పని చేసేవాడు. టమోటా బాక్సులను కోలార్ మార్కెట్‌కు తరలించి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి బయలుదేరాడు. కర్ణాటక రాష్ట్రం చింతామణి తాలూకా కంచార్లపల్లి వద్ద ఇతను ప్రయాణిస్తున్న వ్యానును, బస్సు ఢీకొంది. ఈ ఘటనలో వ్యానులో ఉన్న హరీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అక్రమంగా మద్యం రవాణా కేసులో ఇద్దరికి జైలు

రాయచోటిటౌన్ : కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న ఘటనలో ఇద్దరికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల జరిమానా విధిస్తూ రాయచోటి కోర్టు ఏజేఎఫ్‌సీఎం డాక్టర్ శారద తీర్పు చెప్పారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ ధీరజ్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. 2021 సంవత్సరం నవంబర్ 17న రాయచోటి – చిత్తూరు రింగ్ రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా బంగారుపేటకు చెందిన బత్తుల శశిధర్, చిన్నమండెం మండలం వండాడి తూర్పుపల్లెకు చెందిన యండపల్లె సాయి ప్రతాప్‌రెడ్డిలు ఆటోలో కర్ణాటక మద్యం బాటిళ్లు తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. వీరిని విచారించగా వారు మద్యం తీసుకొచ్చి రాయచోటి ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారన్నారు.ఎస్ఐ థామస్ విన్సెంట్ వారివద్ద నుంచి 336 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారణ నిర్వహించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో వీరికి ఒక్కొక్కరికి ఆరు నెలల జైలుశిక్షతో పాటు జరిమానా కూడా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. ఈ కేసులో ప్రభుత్వం తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.సుజాత వాదించారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

వేంపల్లె : చక్రాయపేట మండలం కొండవాండ్లపల్లె గ్రామానికి చెందిన రైతు కేశినేని ఉత్తన్న(75) గురువారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తన్నకు 4ఎకరాల వరి పొలం ఉంది. రోజు మాదిరిగానే తమ పంట పొలాలను చూసేందుకు వెళ్లాడు. ఆ క్రమంలో గట్టు దాటుతుండగా జారి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్ల మీద పడ్డాడు. దీంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.సంబంధిత అధికారులు విద్యుత్ లైన్‌ను ఆఫ్ చేసి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

జిల్లాలో సారా తగ్గుముఖం

అడిషనల్ ఎస్పీ డాక్టర్ బి.వి. రాజ్‌కమల్

పీలేరురూరల్ : జిల్లాలో సారా తయారీ, విక్రయాలు తగ్గముఖం పట్టినట్లు అడిషనల్ ఎస్పీ డాక్టర్ బి.వి. రాజ్‌కమల్ తెలిపారు. గురువారం పీలేరు సెబ్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, పట్టుబడిన వాహనాలు, మద్యాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది 60 శాతం సారా తీయారీ, విక్రయాలు తగ్గుముఖం పట్టాయన్నారు. జిల్లాలో నలుగురిపై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేశామన్నారు. జిల్లాలో సారా తయారీని వదిలేసి పరివర్తన చెందిన 200 మందికి వారి జీవనోపాధికి ప్రభుత్వం రూ. 1,78,34,500 రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. తద్వారా ఆవులు, ఆటోలు, చిల్లర దుకాణాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం రాకుండా పోలీస్, సెబ్ సంయుక్తంగా ప్రత్యేకంగా చెక్‌పోస్టులు, సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి. వినోద్‌కుమార్ నాయక్, సెబ్ సీఐ గురుప్రసాద్, ఎస్ఐ లక్ష్మీనరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ డాక్టర్ బి.వి. రాజ్‌కమల్

రైతుల ఇళ్ల వద్దే పశువులకు చికిత్స

- ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో 14 డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు
- వాహనాలను తనిఖీ చేసిన జీవీకే సంస్థ రీజినల్ మేనేజర్ కలీమ్

ప్రొద్దుటూరు క్రైం : అత్యవసర సమయంలో రైతుల ఇంటి వద్దకు వెళ్లి డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాల ద్వారా పశువులకు మెరుగైన చికిత్సను అందిస్తున్నామని జీవీకే సంస్థ రీజినల్ మేనేజర్ కలీమ్ తెలిపారు. 1962 వాహనాలను తనిఖీ చేసేందుకు గురువారం ఆయన ప్రొద్దుటూరుకు వచ్చారు. వాహనాలను తనిఖీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు ఇళ్ల వద్దనే మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలను ప్రవేశ పెట్టిందన్నారు. అత్యవసర సమయంలో రైతులు 1962 నంబర్‌కు ఫోన్ చేయగానే తమ సిబ్బంది వెంటనే ఆయా గ్రామాలకు చేరుకొని రైతుల కళ్ల ముందే వారి పశువులకు ఉచితంగా చికిత్సను అందిస్తారని చెప్పారు. చికిత్సతో పాటు మందులు కూడా రైతులకు ఇస్తారని తెలిపారు.



1962 వాహనంలోని మందులను పరిశీలిస్తున్న రీజినల్ మేనేజర్ కలీమ్

ఉమ్మడి జిల్లాలో 14 వాహనాలు

ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో 1962 అంబులెన్స్‌లు 14 ఉన్నట్లు రీజినల్ మేనేజర్ కలీమ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 340 వాహనాలు ఉన్నాయన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున ఉన్నాయని చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైతులకు ఈ సేవలను అందిస్తామన్నారు. 1962 వాహనం ద్వారా ప్రతి రోజు ఒక్కో నియోజకవర్గంలో 8- 10 కేసులు చూస్తున్నట్లు ఆయన తెలిపారు. చికిత్స అనంతరం కాల్ సెంటర్ సిబ్బంది రైతులకు ఫోన్ చేసి పశువుల స్థితిగతులను తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.